తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సీ ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

శుక్రవారం 14-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 54 వెల : 06 రూ

## బాహుబలి లాంటి రాష్ట్రాన్ని బలిచేసి.. నంగనాచి మాటలా?

- ముఖ్యమంత్రిపై 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ధ్వజం
- సర్కారు నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం అంటూ విమర్శ
- అసమర్థుడి పాలనలో ఆర్థిక రంగం అల్లకల్లోలమైందని మండిపాటు
- పదేళ్లు కష్టపడి చక్కదిద్దిన ఆర్థిక రంగాన్ని చిందరవందర చేశావంటూ సీఎంపై ఫైర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. సర్కారు నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం? అంటూ ముఖ్యమంత్రిపై ఫైర్ అయ్యారు. అసమర్థుడి పాలనలో ఆర్థిక రంగం అల్లకల్లోలమైందని మండిపడ్డారు. ప్రభుత్వం నడపడమంటే పైసలు పంచడం కాదని, రాష్ట్ర సంపద పెంచడమని పేర్కొన్నారు. బాహుబలి లాంటి రాష్ట్రాన్ని బలిచేసి.. నంగనాచి మాటలా? అంటూ నిలదీశారు. పదేళ్లు కష్టపడి చక్కదిద్దిన ఆర్థికరంగాన్ని చిందరవందర చేశావంటూ సీఎంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ ధ్వజమెత్తారు. "బాహుబలి లాంటి రాష్ట్రాన్ని బలిచేసి.. నంగనాచి మాటలా? ఢిల్లీకి పంపడానికి మూటలు ఉంటాయి కానీ హామీల అమలుకు, గ్యారంటీల అమలుకు, ఉద్యోగులకు జీతాలకు, రిటైర్ అయినవారికి పెన్షన్లకు పైసలు లేవా?!. అసమర్థుడి పాలనలో.. ఆర్థిక రంగం అల్లకల్లోలం. సర్కారు నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం?. ప్రభుత్వం నడపడమంటే పైసలు పంచడం కాదు.. రాష్ట్ర సంపద పెంచడం. లేనిది ఆదాయం కాదు. నీ మెదడులో విషయం. స్టేచర్ లేకున్నా, పేమెంట్ కోటాలో పదవి దక్కడంతో కళ్లు నెత్తికెక్కాయి. పదేళ్లు కష్టపడి చక్కదిద్దిన ఆర్థికరంగాన్ని చిందరవందర చేశావు. తెలంగాణ చరిత్ర క్షమించని ఘోరమైన పాపం మూటగట్టుకున్నావు. ఒకటో నెల ఉద్యోగులకు జీతాలిస్తానని మభ్యపెట్టి ఆశా, అంగన్ వాడీలకు ఒక్కో నెల జీతాలు ఆపుతున్నా అని నిస్సిగ్గుగా ప్రకటిస్తావా? ప్రజలకు గ్యారెంటీలే కాదు.. చివరికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేనని చేతులెత్తేస్తున్న తీరు చేతకానితనానికి నిదర్శనం. ఉద్యోగులు సహకరించడం లేదనడం వారిని దారుణంగా అవమానించడమే, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. పరిపాలన రాక పెంట కుప్ప చేసి.. ఉద్యోగులు పనిచేస్తలేరని నిందలేస్తే సహించం" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## నేతల స్టేచర్ గురించి కాదు.. ప్రజల ఫ్యూచర్ గురించి ఆలోచించండి

- రైతులను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న బండి సంజయ్
- అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచన
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్న



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతు భరోసా ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తి చేయరని, పంట నష్ట పరిహారం ఇవ్వరని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యమంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా... రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చించాలని బండి సంజయ్ సూచించారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని.యాసంగి పూర్తయ్యేంత వరకు నీళ్లు వదలాలని కోరారు. కాలువల్లో నీళ్లున్నా ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు. 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందనలు వినిపించడం లేదని సంజయ్ మండిపడ్డారు. ప్రతి విషయాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి రేవంత్ ప్రభుత్వం తప్పించుకోవాలనుకుంటోందని విమర్శించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం

- స్పీకర్ ను జగదీశ్ రెడ్డి అవమానించలేదన్న హరీశ్ రావు
- రికార్డులు తీయాలని స్పీకర్ ను అడిగినా తెప్పించలేదని విమర్శ
- అసెంబ్లీ మీడియా పాయింట్ ను కూడా బ్లాక్ చేశారని మండిపాటు



బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను అవమానించలేదని మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సభ ప్రతి ఒక్కరిదని... 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ కాదని అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎందుకు నిరసన వ్యక్తం చేశారో. సభను స్పీకర్ ఎందుకు వాయిదా వేశారో అర్థం కావడం లేదని చెప్పారు. దళిత స్పీకర్ ను అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని హరీశ్ అన్నారు. స్పీకర్ ను కలిశామని. రికార్డులు తీయాలని అడిగామని చెప్పారు. 15 నిమిషాలు అయినా వీడియో రికార్డును స్పీకర్ తెప్పించలేదని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడకుండా బ్లాక్ చేశారని. స్పీకర్ ప్రజాస్వమ్యబద్ధంగా పని చేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని చెప్పారు.

## ఐదుగురు అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నిక




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. నేటితో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది.. మొత్తం అయిదు స్థానాలకు అయిదు నామినేషన్లు దాఖలు కావడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగీ్రవమైంది. కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లకు ఎమ్మెల్సీ టికెట్లు కేటాయించగా, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యంలు అభ్యర్థులుగా ఉన్నారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తులో భాగంగా ఒక సీటును సీపీఐకి ఇచ్చింది . ఇప్పుడు ఈ అయిదుగురు ఎటువంటి పోటీ లేకుండా ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు..

# కాంగ్రెస్‌పై ప్రజల భాషను వింటే ముఖ్యమంత్రి నిమిషం కూడా ఆ పదవిలో ఉండరు

- ముఖ్యమంత్రి, మంత్రులు సిగ్గులేకుండా ఆ పదవిలో కొనసాగుతున్నారన్న బీఆర్ఎస్ నేత
- అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలు పెట్టామన్న జగదీశ్ రెడ్డి




కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆక్రోషం, వారి భాషను వింటే ఈ ముఖ్యమంత్రి, మంత్రులు ఆ పదవిలో ఒక్క నిమిషం కూడా ఉండరని, కానీ సిగ్గులేకుండా ఉంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సస్పెన్షన్ తనను భయపెట్టదన్నారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నియంతృత్వాలను ఎదుర్కొని వచ్చామని ఆయన అన్నారు. ఇలాంటి సస్పెన్షన్‌లు తమ గొంతు నొక్కలేవని ఆయన అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలైనందునే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ఆయన అన్నారు. తన సస్పెన్షన్‌కు సరైన కారణం చూపించలేదని పేర్కొన్నారు. సభలో తాను మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారని, వారిని అదుపు చేయమని సభాపతిని కోరానని చెప్పారు. అధికార పార్టీ సభ్యులను ఏమీ అనలేక తనను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. తాను అనని మాటలను అన్నట్లుగా చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ శాసన సభ్యులకు మాట్లాడే అవకాశం రాకుండా సభలో వరుసగా 26 మందిని మాట్లాడించారని అన్నారు. నిన్న ముఖ్యమంత్రి వారికి క్లాస్ పీకి వెళ్లాడని, అందుకే ప్రతిపక్షం గొంతు వినపడకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే తనను సస్పెండ్ చేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ తయారు చేసిన ఉద్యమకారులమని, పదవులే తాము తృణపాయంగా వదిలేశామని, ఇలాంటి సస్పెన్షన్ తమకు లెక్క కాదని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో రాటుదేలిన సైనికులమని అన్నారు. ఇలాంటివి గతంలో చూడని అనుభవాలేమీ కాదని అన్నారు. సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం ప్రారంభమైందని, ఆ భయంతోనే తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు. కుట్రతో సస్పెండ్ చేశారని, ప్రజల్లో దీనిని ఎండగడతామని ఆయన అన్నారు. వీటిని న్యాయస్థానాల్లోనూ ఎదుర్కొంటామని చెప్పారు.

# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై స్పందించిన కేటీఆర్

- జగదీశ్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేశారన్న కేటీఆర్
- స్పీకర్‌ను ఉద్దేశించి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదన్న కేటీఆర్
- నిబంధనలకు విరుద్ధంగా సభలో మాట్లాడలేదని వ్యాఖ్య




బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్ రెడ్డిని శాసన సభ నుండి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఉద్దేశపూర్వకంగానే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదని అన్నారు. ఆయన అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడలేదని, అయినా సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయనను సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన చేసిన తప్పేమిటో వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావగా జరిగేందుకు సహకరించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఇదే విషయాన్ని సభాపతికి, మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టంగా చెప్పామని ఆయన తెలిపారు. అన్ని పార్టీల అభిప్రాయాలను తెలుసుకోవాలని తాము కోరినప్పటికీ, తమ మాటలు పట్టించుకోలేదని అన్నారు. సభను ఐదు గంటల పాటు వాయిదా వేసి, ఆ తర్వాత నలుగురు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడించి, సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఇది ఏకపక్ష నిర్ణయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు.. క్షేత్రస్థాయిలో హైడ్రా తనిఖీలు



ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు మేరకు.. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అల్వాల్ మండలం తిరుమలగిరి విలేజ్ లోతుకుంటలో ప్రభుత్వ భూమి కబ్జాను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని ఈ భూమి జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదిగా నమోదు కాగా.. ప్రైవేట్ వ్యక్తులు దానిని తమదిగా పేర్కొంటున్నారు. దీంతో వంద ఎకరాలకు పైగా ఉన్న ఈ భూమిలో ఎటువంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామంలోని బుబ్బఖాన్ చెరువు దిగువున వున్న లింగం చెరువు కాలువ పరిసరాలను కమిషనర్ పరిశీలించారు. బుబ్బఖాన్ చెరువు అలుగు, తూముల నుంచి వరద నీరు వెళ్లకుండా నాలను కబ్జాచేసి నిర్మాణాలు జరిగాయని.. దీంతో వరద ముంచెత్తుతోంది స్థానికులు కమిషనర్ కి ఫిర్యాదు చేసారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో అక్కడి నివాసితులు, రియల్ ఎస్టేట్ కంపెనీలు ఒక కట్టుబడి నిర్ణయానికి రావాలని కమిషనర్ సూచించారు. అనంతరం హాఫీజ్‌పేట సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణను పరిశీలించారు. టీడీఆర్ కింద లబ్ధి పొంది.. ప్రభుత్వ భూమిని ఆక్రమించారా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# రెండు రోజుల్లోనే దొంగతనం కేసును చేదించిన పేట పోలీసులు.

- దొంగల నుండి 12తులాల బంగారం, రెండు కిలోల వెండి, 6000 రూపాయలు స్వాధీనం.
- అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి.



పెద్ద శంకరంపేట్. మండల కేంద్రమైన పెద్ద శంకరపేట గ్రామానికి చెందిన విగ్రహం శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పెద్ద శంకరంపేట పోలీసులు రెండు రోజుల్లోనే చేదించి దొంగలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రేణుకా రెడ్డి గురువారం తెలిపారు . వివరాల్లోకి వెళితే విక్రమ్ గంగాధర్ గౌడ్ ఫిర్యాదు ఏమనగా తన అన్న విగ్ర%శీ% శ్రీనివాస్ గౌడ్ 11 3 2025 నాడు తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని గాడ్గాపూర్ కు వెళ్లినారని మర్నాడు అనగా 12 3 25 ఉదయం 9 గంటల సమయంలో రోజు మాదిరిగా వాళ్ళ ఇంట్లో పనిచేసే అనీస్ బేగం అన్న శ్రీనివాస్ గౌడ్ ఇంటికి వెళ్లి పనిచేస్తుండగా బెడ్ రూమ్ డోర్ తాళం బీరువా పగలగొట్టిందని చూసి ఈ విషయం వాళ్ళకి తెలియజేయగా వెంటనే అక్కడికి వెళ్లి చూసేసరికి ఇంట్లో ఉన్న బెడ్ రూమ్ డోర్ తాళం పగలగొట్టబడి ఉందని, బెడ్ రూమ్ లో ఉన్న లాకర్ లోపల వెంకటేశ్వర స్వామి గుడికి సంబంధించిన బంగారు ఆభరణాలు అయినటువంటి ఆరు తులాల బంగారు గొలుసు మూడు వలసది ఐదు తులాల బంగారు పుస్తక దండ నాలుగు తులాల బంగారు పుస్తకాలు మరియు నగదు 6000 దొంగలించబడినట్టుగా ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసు వారు కేసు నమోదు చేసి రేణుక రెడ్డి కేసు విచారణ చేపట్టి సిసి కెమెరా ద్వారా దొంగను పట్టుకోవడం జరిగింది అని, దొంగతనం సింగంపేట గ్రామానికి చెందిన ఎర్ర నాగరాజు గౌడ్ 11 3 2025 నాడు రాత్రి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేనిది చూసి ఇంటి తాళం పగలగొట్టి వాళ్ళ ఇంట్లో ఉన్నటువంటి గోల్డ్ దొంగతనం చేసి తన ఇంట్లో పెట్టుకోగా పట్టిన బంగారాన్ని రికవరీ చేసి నిందితున్ని కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందన్నారు .ఈ కేసు చేదించిన సిఐ ,ఎస్ఐ గారిని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధనప్రారంభం.



విద్యాశాఖ బలోపేతం, నూతన విద్యా విధానం, తదితర అంశాలపై రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ యెగితారాణా, కమిషనర్ ఇవి నర్సింహారెడ్డి,లు హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా యెగితా రాణా మాట్లాడుతూ ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆద్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో (ఎఫ్ ఎల్ ఎన్) లో కృత్రిమ మేధను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి ఏ ఎక్స్ ఎల్, ఈ కే ఎస్ టి ఈపి ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందని, ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని, ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి , ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందని. ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుందన్నారు. .కృత్రిమ మేధ ను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని ,ఎంపికైన పాఠశాలల . ఈ బోధన తక్కువ అభ్యసన స్థాయిలు కలిగిన విద్యార్థులకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి ,వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడుతుంది అని అన్నారు. జిల్లాలో ఎంపికైన ప్రాథమిక పాఠశాలలు: అమలు జరుగుతుందన్నారు.

# ఘనంగా రేణుకాచార్య గురువుల జయంతి.



ఆది జగద్గురుగా కీర్తించబడుతూ, వీర శైవ జంగమ ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ రేణుకా చార్య గురువు గారి జయంతిని పురస్కరించుకొని, నారాయణ ఖేడ్ మండలం లోని తుర్కపల్లి గ్రామం నందుగల శ్రీ సంగమేశ్వర ఆలయంలో నారాయణ ఖేడ్ డివిజన్ వీర శైవ జంగమ మహేశ్వరుల తరపున ఘనంగా పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సమాజం పెద్దలు శ్రీశైలం స్వామి,రేవణయ్య స్వామి , శివకుమార్ స్వామి,మన్మథయ్య స్వామి, విజయకుమార్ స్వామి,శివకుమార్ స్వామి,రామప్ప స్వామి, శంకరయ్య స్వామి, గురుపాదయ్య స్వామి,సిద్దయ్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.